# రజక సంఘం నూతన అధ్యక్షుడిగా కంచర్ల స్వామి

-రజక సంఘం ఉపాధ్యక్షులుగా కారంకంటి వెంకటేష్
-క్యాషియర్లు గా కంచర్ల ప్రవీణ్ కారంకంటి రాజు
-ప్రధాన కార్యదర్శిగా కంచర్ల శివకుమార్



**దుబ్బాక మార్చి 15( మహాప్రభ )**
రజక సంఘం అభివృద్ధికి సంఘ సభ్యుల సహకారంతో తాము ఎల్లవేళలా కృషి చేస్తామని రజక సంఘం నూతన పాలకవర్గం సభ్యులు అధ్యక్షుడిగ కంచర్ల స్వామి, ఉపాధ్యక్షులుగా కారం కంటి వెంకటేష్, క్యాషియర్లుగా కంచర్ల ప్రవీణ్, కారంకంటి రాజు, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల శివకుమార్, ప్రచార కార్యదర్శిగా కంచర్ల నాగరాజు అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక ఆదివారం రోజున జరిగింది. రజక సంఘం అధ్యక్షులుగా కంచాలరా స్వామి ని ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రజక సంఘం అధ్యక్షులుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల బాంధవులకు కంచర్ల స్వామి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం



అభివృద్ధికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు స్వామి తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు కంచర స్వామితో పాటు నూతన పాలకవర్గం సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రజక సంఘం అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేసేందుకు ముందు ఉంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రజక సంఘం ఉపాధ్యక్షులు కారం కంటి వెంకటేష్, క్యాషియర్లు కంచర్ల ప్రవీణ్, కారం కంటి రాజు, ప్రధాన కార్యదర్శి కంచర్ల శివకుమార్, ప్రచార కార్యదర్శి కంచర్ల నాగరాజు, కార్యవర్గ సభ్యులు వేణు బాలకృష్ణ, శ్రీధర్, హరి, ప్రశాంత్, రవి,రజక సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# తుక్కాపూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



**దుబ్బాక మార్చి 15( మహాప్రభ )**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రణాళికలో పదవరోజు భాగంగా తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు (మాస్టి ) కళావతి, స్వామి ముదిరాజ్ గారి అధ్యక్షతన గ్రామపంచాయతీ సిబ్బందిని మరియు, పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించడం, సర్పంచ్ గారు మాట్లాడుతూ వారి సేవలో గ్రామానికి ఎల్లవేళలా అందించడంలో నిరంతరం పాటుపడుతూనే ఉంటారు అని వారిని ఆదేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని కవిత బాలరాజ్ ముదిరాజ్ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిని పద్మ లక్ష్మణ్ ముదిరాజ్, గొడుగు శ్రీశైలం ముదిరాజ్, చిక్కుడు సాయిరాజ్ ముదిరాజ్, లింగాల మహేష్, సింధు మహేష్, గోపని రమేష్ ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి నరసింహ రావు, అంగన్వాడీ టీచర్స్ గజ్జల రేఖ, దూలం రేణుక, కారోపర్, వుల్లెశీగల యాదగిరి ముదిరాజ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నాచారం గుట్టలో ఘనంగా కోటి తలంబ్రాలు దీక్ష

-భద్రాచల రామయ్యకు తెలంగాణ నుండి గోటి తలంబ్రాలు
-రామకోటి రామరాజు భక్తికి దేవస్థానం ఘన సన్మానం



**దుబ్బాక మార్చి 15( మహాప్రభ )**
భద్రాచల సీతారాముల కల్యాణానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష సిద్దిపేట జిల్లా వర్గల్ మండల్ నాచారం గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈవో బెల్లంకొండ రంగాచార్యులు మరియు ఆలయ అర్చక సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా జరిగింది. శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తి రత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలు భక్తులచే 3 గోటితో వడ్లను ఒలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. 4 సారీ కళ్యాణానికి3 క్వింటాళ్ల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తున్నామని రామకోటి రామరాజు తెలిపారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయినా కూడా, మేము ఒలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యాణానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం భక్తులు ఆనందాన్ని వెళ్ళు బుచ్చురూ ఇంతటి అదృష్టాన్ని అందించిన రామకోటి రామరాజును ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ రవీందర్ గుప్తా, మరియు కార్యవర్గ సిబ్బంది గ్రామ సర్పంచ్,భక్తులు పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్ ను కలిసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంటి గృహ ప్రవేశం లో ఎమ్మెల్యే






**మార్చి 15 తిరుపతి జిల్లా (సూళ్లూరుపేట) మహాప్రభ**
ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్ ను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య సత్యవేడు నియోజకవర్గంలో తాజా గా మరలా రాబోయే పంచాయితీ ఎలక్షన్ ఆపై రాబోయే ఎలక్షన్ లో గాని పట్టు వదలకూడదని ఇద్దరి మధ్య చర్చ జరిగింది. అంతకుముందు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటి గృహ ప్రవేశం లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు ఈ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన: ఎమ్మెల్యే బాలు నాయక్,



**దేవరకొండ మార్చి 15( మహాప్రభ )**
దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో బిజెపి, ఓ బి సి, మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్ మల్లమ్మ గార్ల కుమారుడు అశోక్ కుమార్ యాదవ్- అంకిత గార్ల వివాహ మహోత్సవము లో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ, మేకల శ్రీనివాస్ యాదవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రామ్ సింగ్, కౌన్సిలర్ గాజుల మురళి, బత్తుల అమర్, మల్లారెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు

## నూతన పట్టు వస్త్ర అలంకరణ వేడుకలో పాల్గొన్న: నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్,



**దేవరకొండ మార్చి 15( మహాప్రభ )**
హైదరాబాదులోని నాగోల్ PBR కన్వెన్షన్ హాల్ లో జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎచ్చ శ్రీకాంత్- హరిణి దంపతుల కుమారుడు రిషిక్ కు నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొన్న, బి ఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని రుషిక్ ను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు, ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొని ఆనందించారు.

# మార్చి 16న అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి

**కరీంనగర్, మార్చి 15( మహాప్రభ )**
అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం మార్చి 16, సోమవారం ఉదయం 10 గంటలకు పొట్టి శ్రీరాములు కాంశ్య విగ్రహం వద్ద జరుగనుంది. పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూర్ రాజేందర్, పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ కరీంనగర్ చైర్మన్ ఉప్పల రామేశం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయి.అందరిని ఈ జయంతి కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# నార్సింగ్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

-25 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజ్ పనులకు భూమి పూజ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**దుబ్బాక మార్చి 15(మహాప్రభ )**
నార్సింగ్ మండలం నర్సింగ్ గ్రామములో గ్రామ అభివృద్ధి పనులకు జరిగింది పనులకు భూమిపూజ జరిగింది. మండల కేంద్ర పరిధిలో గ్రామాభివృద్ధి కోసం చీ=జు+టా నిధుల ద్వారా సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం మంజూరైన రూ. 25 లక్షల విలువైన కాలు పనులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ సర్పంచ్ సుజాత మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ ఎన్నశీ రాజేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ జానీ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్, బాచి, నరేష్, రాజేందర్, దేవిక, రాజశేఖర్,సంపత్ రెడ్డి, అంచనూరు రాజేష్, బాలరాజు గౌడ్, జహీర్ ఖాన్, టి, స్వామి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**దుబ్బాక మార్చి 15( మహాప్రభ )**
దుబ్బాక మండలం పర్శరాశీ నగర్ లోని శ్రీ పెద్దమ్మ తల్లిని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆల్ ఏ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈరోజు నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి మరియు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, దుబ్బాక సర్పంచుల పురం అధ్యక్షులు పర్స దేవరాజు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

